# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 29-09-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **మూలా నక్షత్రం సందర్భంగా ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గ అమ్మవారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.**
2. **గుండె సంబంధిత సమస్యల కోసం ప్రభుత్వ ఆసుపత్రులలో క్యాథ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు.**
3. **వ్యవసాయ ఎరువులపై జీఎస్టీ తగ్గింపు అంశంపై రైతులకు నెల రోజుల పాటు సదస్సులు నిర్వహిస్తామని వ్యవసాయశాఖ సంచాలకులు ఎస్. ఢిల్లీరావు వెల్లడించారు.**
4. **విజయవాడ ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు చేరుతున్న దృష్ట్యా బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది.**

==========================

విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో దసరా ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మూలా నక్షత్రం రోజు కావడంతో శ్రీ కనకదుర్గమ్మ సరస్వతీదేవి అలంకారంలో దర్శనమిస్తున్నారు. అమ్మవారి దర్శనానికి  భారీగా భక్తులు తరలిరావడంతో క్యూలైన్లలో రద్దీ కొనసాగుతోంది. సరస్వతీ దేవి అలంకారంలో ఉన్న కనకదుర్గమ్మను రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ,

వాయిస్ ..30 సెకన్లు

మరోవైపు మూలా నక్షత్రం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ మధ్యాహ్నం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.

--------------------------

గుండె జబ్బుల పట్ల అవగాహన కల్పించి... వాటిని అధిగమించే ఉద్దేశ్యంతో ఈరోజు ప్రపంచ హృదయ దినోత్సవం నిర్వహిస్తున్నారు. శరీరానికి ఆయువుపట్టు అయిన గుండెను ఆరోగ్యంగా చూసుకోవడం ఎంతైనా అవసరం. ఇందుకోసం గుండెజబ్బులు రాకుండా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలి.  ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ హార్ట్ ఫెడరేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి ఏటా సెప్టెంబర్ 29న ప్రపంచ హృదయ దినోత్సవం నిర్వహిస్తున్నారు.

---------------------------

రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌తో కలిసి మంత్రి ఈరోజు పాల్గొన్నారు. గుండె సంబంధిత సమస్యలను నిర్ధారించడానికి, ప్రభుత్వ ఆసుపత్రులలో క్యాథ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

వాయిస్ ..30 సెకన్లు

---------------------------

తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ ఉదయం మలయప్ప స్వామివారు శ్రీ కోదండ రాముని అవతారంలో ధనుస్సు, బాణం ధరించి హనుమంతుని వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ రోజు సాయంత్రం స్వర్ణ రథంపై శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వామివారు ఊరేగి భక్తులను అనుగ్రహించనున్నారు.

---------------------------

ప్రజాసేవ, సుపరిపాలనకు ప్రాధాన్యమిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కృషి చేస్తోంది. "సేవా పర్వ్" పేరుతో ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. జన్ ధన్ యోజన గురించి ఈ రోజు తెలుసుకుందాం.

వాయిస్ ఓవర్ ( 1.15 సెకన్లు )

---------------------------

ఎరువులు, సూక్ష్మపోషకాలు, జీవ సంబంధ పురుగు మందులపై 12 శాతం నుంచి 5 శాతం వరకు వస్తు సేవల పన్ను - జీఎస్టీ తగ్గిందని వ్యవసాయశాఖ సంచాలకులు ఎస్. ఢిల్లీరావు తెలిపారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో పన్ను తగ్గింపు, ధరల వ్యత్యాసం తెలియజేసేలా గోడ పత్రికలు, కరపత్రాలు ప్రదర్శిస్తామని ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రతి రైతుకూ అర్థమయ్యేలా జీఎస్టీ తగ్గింపుపై నెల రోజుల పాటు సదస్సులు, ప్రదర్శనలు నిర్వహిస్తామని వివరించారు.

---------------------------

ఎగువ ప్రాంతాల నుంచి నుంచి ప్రకాశం బ్యారేజీకి వరద నీరు వచ్చి చేరుతోంది. బ్యారేజీలోకి 6 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో దీంతో 69 గేట్లను పూర్తిస్థాయిలో ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. దీంతో కృష్ణానది నదీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. నదిలో ఎవరూ స్నానాలకు దిగవద్దని అధికారులు సూచిస్తున్నారు.

---------------------------

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వస్తు సేవల పన్ను-జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నామని ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ అన్నారు. జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు

అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ర్యాలీని ఒంగోలులో ఆయన ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పాత్రికేయులతో మాట్లాడుతూ,

..వాయిస్.. 33 సెకను

---------------------------

ఉత్తర మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రానున్న రెండు రోజులపాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతారవరణ శాఖ అధికారి ఎమ్.వెంకట్రావు తెలియజేస్తూ,

..వాయిస్.. 27 సెకన్లు

---------------------------

కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో పలు ఉన్నత విద్యాసంస్థల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని తిరుపతి పార్లమెంటు సభ్యులు ఎం.గురుమూర్తి తెలిపారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాంగణంలో కేంద్రప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న నేషనల్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంస్థ–నైలెట్ పనులను ఆయన ఈరోజు పరిశీలించారు. అనంతరం గురుమూర్తి మాట్లాడుతూ, యువతకు నైపుణ్య శిక్షణ అందించి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో నైలెట్‌ను కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. అక్టోబర్ 2వ తేదీన ఈ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు.

=====================